## నాణ్యమైన విద్యపై ప్రత్యేక ఫోకస్

**ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా**

ఏటూరునాగారం, మార్చి 26 : గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు, నాణ్యమైన విద్యపై ప్రత్యేక ఫోకస్ పెట్ట నున్నట్లు ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా తెలిపారు. మంగళవారం తనను కలిసిన విలేకరులతో ఆమె పలు అంశాలపై చర్చించారు. ఆశ్రమ పాఠ శాలల్లో నాణ్యమైన విద్య అందించడంలో భాగంగా ఉపాధ్యాయులకు టీచింగ్‌పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు కంప్యూ టర్లు, ల్యాబ్‌లను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చే ప్రయ త్నం చేస్తామన్నారు. పాఠశాలల పర్యవేక్షణ, సమస్యల పరిష్కారానికి ప్రత్యేకాధికారులను నియమించినట్లు తెలిపారు. విద్యార్థుల ఆరో గ్యంపై ఏఎన్‌ఎంల ద్వారా ప్రత్యేక దృష్టి పెట్టి హెల్త్ రికార్డులు తయారు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా గిరిజనులకు ప్రత్యేక వైద్యం అందించేందుకు ప్రస్తుతం ఉన్న వైద్యశాలలు, సబ్ సెంటర్ల పనితీరు మెరుగు పర్చనున్నట్లు తెలిపారు. ఏటూరునాగారం సీహెచ్‌సీలో వైద్యుల కొరతను విలేకరులు పీవో దృష్టికి తీసుకుపోగా ఇక్కడ సేవలందించేందుకు ముందుకు వచ్చే వారికి అవకాశం కల్పిస్తా మన్నారు. దంత వైద్యులు ఉన్నప్పటికీ అవసరమైన మేరకు పరిక రాలు లేవని చెప్పడంతో ఏర్పాట్లు చేస్తామన్నారు. గైనకాలజిస్టులు, అనస్తీషియా, ఆర్థో వైద్యుల కొరత ఉందని పీవో దృష్టికి తీసుకెళ్లగా సమీక్ష చేస్తామన్నారు. పీహెచ్‌సీల్లో వైద్యులు లేకుంటే సూపర్‌వైజర్లు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశామని పీవో తెలిపారు. గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో అటవీ ఉత్పత్తులు సేకరించడం, సూపర్ మార్కెట్లు, పరిశ్రమలు ఏర్పాటు చేసి గిరిజనులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఏరియాలో మిర్చి సాగు అత్యధికంగా ఉందని, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ఆలోచన చేస్తామన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తామని, సమస్యలుంటే తన దృ ష్టికి తీసుకురావాలన్నారు. మంచి పాలన అందించేందుకు ఉద్యోగు లతో సమన్వయ సమావేశం నిర్వహిస్తానని చిత్రమిశ్రా తెలిపారు.

# సంతలో సమస్యల తిష్ట

- భూపాలపల్లిలో రోడ్లపైనే నిర్వహణ
- ఏటా లక్షల్లో ఆదాయం ఉన్నా.. సౌకర్యాలు నిల్
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



భూపాలపల్లిలో రోడ్డు పక్కనే నిర్వహిస్తున్న వారాంతపు సంత

కృష్ణకాలనీ, మార్చి 26 : భూపాలపల్లి పట్ట ణంలో ప్రతి గురువారం నిర్వహించే సంతలో సమస్యలు తిష్ట వేశాయి. మున్సిపల్ అధికా రులు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో సంతకు వచ్చిన ప్రజలు, విక్రయదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారాంతపు సంతతో ఏటా మున్సిపాలిటీకి లక్షల్లో ఆదాయం ఉన్నా, సౌకర్యాలు మాత్రం కల్పిం చడం లేదు. ఇక్కడ కూరగాయలు, పండ్లు, వస్త్రాలతోపాటు ఇతర నిత్యావసర సరుకులు విక్రయిస్తారు. చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా పెద్దపల్లి, వరంగల్, కాటారం, చిట్యాల మండలంలోని పలు గ్రామాల నుంచి వ్యాపారులు సరుకులను తీసుకొచ్చి విక్రయిస్తారు. వేలం రూపంలో ఏటా మున్సి పాలిటీకి రూ. 3 లక్షలకుపైగానే ఆదాయం వస్తున్నా.. ప్రజలకు అనుకూలమైన రీతిలో సంతను నిర్వహించడం లేదని వాపోతు న్నారు. సంత నిర్వహణకు గతంలోనే జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువు శిఖం భూమిలో ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ఇంతవరకు ఆ స్థలంలోకి సంతను మార్చ కుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుకభా గంలో మినీ స్టేడియానికి కేటాయించిన మైదా నంలో నిర్వహిస్తున్నారు. ఆ మైదానం కూడా సరిపోక సుభాష్ కాలనీకి వెళ్లే రోడ్డుకు ఇరువై పులా కూరగాయలు, ఇతర నిత్యావసర సరు కులు విక్రయిస్తున్నారు. అలాగే జంగేడు, కాశీంపల్లిలోని సంతలు కూడా రోడ్లపైనే జరు గుతున్నాయి. దీంతో వాహనాలు, పాదచా రుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగు తున్నది. సంతలో అనేక సమస్యలున్నా మున్సిపాలిటీ అధికారులు కనీసం ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. సంతలో ప్రతి వ్యాపారి నుంచి చీటీ డబ్బుల పేరుతో రూ. 30 నుంచి రూ. 40 వరకు వసూలు చేస్తు న్నారు.. కానీ, వసతులు మాత్రం కల్పించడం లేదని పట్టణ ప్రజలు ఆవేదన చెందుతు న్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వారాంతపు సంతలపై దృష్టి సారించి సమస్య లను పరిష్కరించాలని వ్యాపారులు, ప్రజలు వేడుకుంటున్నారు.

### ప్రత్యేక స్థలాన్ని కేటాయిస్తాం

**- టీ రాజేశ్వర్, భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్**



మార్చి తర్వాత మున్సిపాలిటీలోని టీపీవో, ఆర్ఐ, కిందిస్థాయి ఉద్యోగులు, సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి, వారాంతపు సంతపై నిర్ణయం తీసుకుంటాం. సమష్టి నిర్ణయంతో ప్రజలకు అందు బాటులో ఉండే స్థలాన్ని ఎంపిక చేసి, అక్కడికి సంతను తరలిస్తాం.



వీసీలో పాల్గొన్న ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి, అధికారులు

## ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

**ములుగు, భూపాలపల్లి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, భవేశ్‌మిశ్రా**


ములుగురూరల్, మార్చి 26 : యాసంగి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని ములుగు, జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, భవేశ్‌మిశ్రా సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్లు ఇలా త్రిపాఠి, భవేశ్‌మిశ్రా పాల్గొన్నారు. భూపాలపల్లి కలెక్టర్ మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా యాసంగి ధాన్యం కొనుగోలుకు 189 కేంద్రా లను ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో ఐకేపీ 8, సహకార శాఖ 164, డీసీఎంఎస్ 13, జీసీసీ 4 కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఏప్రిల్ మొదటి వారంలోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్ని మండ లాల్లో ఏర్పాటు చేసి జూన్ 30 నాటికి కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు. వీసీలో అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, డీసీఎస్‌వో రాంపతి, డీసీవో సర్దార్‌సింగ్, డీఏవో విజయచంద్ర, ఆర్టీవో సిరాజ్‌అహ్మద్ పౌరసరఫరాల అధికారి నర్సిం గరావు, పౌరసరఫరాల సంస్థ డీఎం రాఘవేందర్, డీఆర్డీవో నరేశ్, వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు మందులు పంపిణీ చేయాలి

ములుగు రూరల్, మార్చి 26 : ప్రభుత్వ దవాఖానల్లో పనిచేసే ఫార్మాసిస్టులు, వైద్య సిబ్బంది ఔషధ నియంత్రణ శాఖ నిబంధనల మేరకే మందులు పంపిణీ చేయాలని ములుగు, భూపాలపల్లి జిల్లాల డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జన్ను కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలోని డ్రగ్ స్టోర్‌ను సూపరిం టెండెంట్ డాక్టర్ జగదీశ్వర్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ మేరకు సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి సరఫరా అయిన, బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేసిన మందుల రికార్డులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మాసిస్టులు మందులను రికార్డుల్లో నమోదు చేసి వైద్యుల సూచన మేరకు పంపిణీ చేయాలన్నారు. రోగుల సౌకర్యార్థం ప్రభుత్వం నార్కోటిక్ డ్రగ్ లైసెన్స్ కోసం దర ఖాస్తు చేయగా మౌలిక వసతులను పరిశీలించేందుకు డ్రగ్ స్టోర్‌ను సందర్శించినట్లు తెలిపారు. డీఐ వెంట ఫార్మాసిస్టులు సమ్మిలాల్, విజయ్, బ్లడ్ బ్యాంక్ ఎల్టీ కృష్ణ, కిరణ్ ఉన్నారు.

# ప్రజాపాలనే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి ధనసరి అనసూయ



ఏటూరునాగారం : ఇఫ్తార్ విందులో ప్రార్థన చేస్తున్న మంత్రి సీతక్క

గోవిందరావుపేట, మార్చి 26 : ప్రజా పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరా జ్, గ్రామీ ణాభివృద్ధి శాఖల మంత్రి ధనసరి అన సూయ (సీతక్క) అన్నారు. మండల కేంద్రంలోని కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌లో పార్టీ మండలాధ్యక్షుడు పాలడుగు వెం కటకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన మండ ల స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే మెనిఫెస్టోలోని పథకాలను అమలుపర్చిన ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించ డమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. త్వరలోనే రైతు బీమా, రుణమాఫీ ప్రకటించనున్నామని ఆమె తెలిపారు. తాను మంత్రిని అయినప్పటికీ నియోజకవర్గ ప్రజలకు అందుబా టులో ఉంటూ రాష్ట్రంలో జిల్లాను అభివృద్ధిలో ముందుం చుతానని సీతక్క అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, దాసరి సుధాక ర్‌తో పాటు జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

### రంజాన్‌ను సంతోషంగా జరుపుకోవాలి

ఏటూరునాగారం : రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. మండల కేం ద్రంలోని జామా మసీదులో మంగళవారం సుజావుద్దీన్ (సర్కార్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహ బూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్, మసీదు కమిటీ పెద్దలు, నిర్వాహకులు అఫ్సర్ పాషా, అయూబ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, దేవేందర్, బాలరాజు పాల్గొన్నారు.

## తాగునీటికి ఇబ్బందులుండొద్దు

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- అదనపు కలెక్టర్ శ్రీజ



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

ములుగు రూరల్, మార్చి 26 : ప్రస్తుత వేసవిలో గ్రా మాల్లో తాగునీటికి ఇబ్బం దులు లేకుండా అధికారులు చూడాలని ములుగు అద నపు కలెక్టర్ పీ శ్రీజ అన్నా రు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధి కారులతో సమీక్ష నిర్వహిం చారు. గ్రామాల వారీగా జ నాభా, నీటినిల్వ సామర్థ్యం, మిషన్ భగీరథ, వాటర్ ట్యాంక్ ఫిల్లింగ్, హ్యాండ్ పంప్స్, వాటి పనితీరును అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ అధికారులు తాగునీటి సమస్యపై అప్రమత్తంగా ఉండాలన్నారు. నిరుపయోగంగా ఉన్న చేతి పంపుల మరమ్మతులను వెంటనే చేపట్టి వినియోగంలోకి తీసుకురా వాలన్నారు. గ్రామాల్లో నూతనంగా మంజూరైన, మరమ్మతులు పూర్తి చేసిన పనుల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదే శించారు. రాబోయే మూడు నెలలు ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా అధికారులు చూడాలని శ్రీజ సూచించారు. సమావేశంలో డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, ఎన్పీడీసీఎల్ డీఈ నాగేశ్వర్‌రావు, ఏఈ సాయికృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి మల్లేశం, మండల, గ్రామాల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా, పక్కన అదనపు కలెక్టర్

## పారదర్శకంగా ర్యాండమైజేషన్

**భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా**

భూపాలపల్లి రూరల్, మార్చి 26 : పార్లమెంట్ ఎన్నికల సంద ర్భంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్ఐసీ ఆన్‌లైన్ సాఫ్ట్ వేర్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మంగళవారం కలెక్టరే ట్‌లో పోలింగ్ విధులు నిర్వర్తించే సిబ్బందికి మొదటి దశ ర్యాండమై జేషన్‌ను కలెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని 275, మంథనిలోని 130, ములు గు నియోజకవర్గంలోని 5 పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తదితర సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహిం చినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 20 శా తం అదనంగా 490 మంది ప్రిసైడింగ్ అధికారులు, 624 మంది స హాయ ప్రిసైడింగ్ అధికారులు, 1064 మంది ఓపీవోలను కేటాయిం చినట్లు కలెక్టర్ వివరించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సీపీవో సామ్యూల్, మత్స్యశాఖ అధికారి అవినాష్, ఎన్నికల విభాగం డీటీ అబ్బాస్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

ములుగురూరల్/ భూపాలపల్లి రూరల్, మార్చి26 : ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్స్‌కు ప్రిపేరయ్యే ఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ములుగు, భూపాలపల్లి జిల్లాల ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారులు తుల రవి, డీ సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్–1,2,3 పరీక్షలు రాసే అభ్యర్థులు ము లుగులో ఈనెల 28 వరకు ములుగు సంక్షేమ భవనంలోని కార్యాల యంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 98490 11113ను సంప్రదించాలన్నారు. అలాగే భూపాలపల్లిలో 30వ తేదీ లోగా కలెక్టరేట్‌లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## పొలాల్లోనే ఇసుక తీయాలి

మంగపేట, మార్చి 26 : మండలంలోని బోరునర్సాపురం, జబ్బో నిగూడెం సమీపంలో ప్రవహిస్తున్న గౌరారం వాగు ప్రవాహానికి కోత కుగురై వాగులో కలిసిన పొలాల్లోనే ఇసుక తీసేలా చర్యలు తీసుకో వాలని స్థానిక రైతులు నాయబ్ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావుకు వినతి పత్రం ఇచ్చారు. వాగులో కలిసిన పొలాల్లో కాకుండా వాగులో ఇసుక తీసేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఆరోపించారు. అలా చేస్తే పొలా ల్లోని బోర్లు, గ్రామంలోని తాగు నీటి బోర్లు ఎండి పోయి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని వివరించారు. ఇసుక మేటలు మాత్రమే తీసేలా కాంట్రాక్టర్‌కు అనుమతులు ఇవ్వాలని కోరారు.

## చదువుకు దూరమవుతున్న విద్యార్థులు

మంగపేట, మార్చి 26 : ఉపాధ్యాయులు బడికి సక్రమంగా రాక విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి టీఎల్ రవి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మా ట్లాడుతూ అబ్బాయిగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విధులకు రాకపోవడంతో పేద విద్యార్థులకు విద్య అందడంలేదన్నా రు. అంతేకాకుండా తరగతి గదిలో ఫ్యాన్లు లేవని, మరుగుదొడ్లు, తాగు నీటి సౌకర్యాలు లేవన్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పం దించి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

తాడ్వాయి, మార్చి 26 : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలని తాడ్వాయి పోలీసులు ప్రజలకు సూచించారు. మం డల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు కానిస్టేబుల్ సాంబయ్య ప్రయాణికులకు అవగా హన కల్పించారు. అత్యాశకు పోయి ఓటీపీలు చెప్పడం, లోన్లు వస్తా యని డబ్బులు చెల్లించి మోసపోవద్దన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

ములుగు రూరల్, మార్చి 26 : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన ములుగు మండలం ఇంచర్ల శివారులోని ఎర్రి గట్టమ్మ సమీపంలో చోటు చేసుకుంది. ములుగు పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండ లం నారాయణపురానికి చెందిన పోడెం రఘు (30) రెండు వారాల నుంచి ములుగులో పెయింటింగ్ పనిచేస్తున్నాడు. మంగళవారం రా త్రి బైక్‌పై ఇంటికి వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్ట డంతో రఘు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య కవిత ఫి ర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై–3 లక్ష్మారెడ్డి తెలిపారు.

## భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్య

ఏటూరునాగారం, మార్చి 26 : భార్య కాపురానికి రావడంలేదని మనస్తాపంతో మండలకేంద్రానికి చెందిన కుమ్మరి మణికుమార్(20) పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నట్లు ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న మణికుమార్ మూడు నెలల క్రితం ఇదే గ్రామానికి చెందిన కొండాయి సంధ్యను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కొన్ని రోజులుగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో ఈనెల 23న సాయంత్రం భార్యా భర్తల మధ్య గొడవ జరగడంతో సంధ్య తల్లిగారింటికి వెళ్లింది. తిరిగి రావాలని కోరడంతో ఆమె నిరాకరించింది. అంతేకాకుండా సంధ్య తల్లి తన కుమార్తెను సరిగా చూసుకోవడంలేదని అనడంతో వారి మధ్య గొడవ జరిగింది. దీంతో 24న తెల్లవారు జామున ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగడంతో మండలకేంద్రంలోని ప్రైవేట్ వైద్య శాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ములుగు తరలిస్తుం డగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. మృతుడి తండ్రి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

**ఉరేసుకొని మరొకరు..**

మల్హార్ : ఉరేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొయ్యూ రు పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని తాడిచర్లకు చెందిన రేకుంట్ల సారయ్య(64) కొన్ని రోజులుగా మానసిక స్థితి బాగాలేకపో వడంతో తాగుడుకు అలవాటు పడ్డాడు. ఇంట్లో తరచూ గొడవలు జరుగుతుండడంతో భార్య మధునమ్మ పుట్టింటికి వెళ్లింది. దీంతో సో మవారం రాత్రి సారయ్య ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ఉదయం గమనించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారమిచ్చారు. మృతుడి కుమారుడు సంతోష్ ఫి ర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

# ప్రకృతి వనాల సంరక్షణకు చర్యలు

- ఎండిన మొక్కలకు నీరందించిన జీపీ సిబ్బంది
- 'నమస్తే' కథనానికి స్పందన



మొక్కలకు నీరు పడుతున్న సిబ్బంది

మహదేవపూర్, మార్చి 26: మం డలంలో ఏర్పాటు చేసిన పల్లె, బృహ త్ పల్లె ప్రకృతి వనాల సంరక్షణపై అధికారులు చర్యలు చేపట్టారు . ఈ నెల 25న 'నమస్తే తెలంగాణ'లో 'ప్రకృతి వనాలపై పట్టింపేది' శీర్షికన ప్రచురి తమైన కథనానికి జిల్లా అధికారులు స్పందిం చారు. వారి ఆదేశాల మేరకు ఆయా గ్రామాల జీపీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సిబ్బంది జీపీ ట్యాంకర్‌తో మొక్కలకు నీరందించారు. కలుపు మొక్కలను తొలగిస్తున్నారు. ప్రకృతి వనాలను ప్రజలకు అందుబాటులో ఉంచు తామని డీఎల్‌పీవో వీరభద్రం వెల్లడించారు. విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.



నిందితులతో ఎక్సైజ్ అధికారులు

## ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు

ములుగు, మార్చి 26 (నమస్తే తెలంగాణ) : పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో గుడుంబా, బెల్ట్ షాపులను నియంత్రించేందుకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు నిర్వహిస్తున్నారు. మంగ ళవారం ములుగు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రాష్ట్ర టాస్క్ ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ములుగు, వరంగల్ ఎక్సైజ్ అధికారులతో కలిసి తాడ్వాయి మండలంలోని నార్లాపూర్, గోవిందరావుపేట మండలంలోని రాంనగర్, పాపయ్యపల్లి, బాలాజీనగర్ గ్రామాల్లో దాడులు నిర్వ హించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే ప్రదీప్‌రావు మాట్లాడుతూ దాడు ల్లో 45 లీటర్ల గుడుంబా, 120 కేజీల బెల్లం, 500 గ్రా ముల డ్రై ఈస్ట్ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపా రు. 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి ఏడుగు రు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. దాడు ల్లో ములు గు ఎక్సైజ్ సీఐ ఎం సుధీర్‌కుమార్, డీటీఎఫ్ సీఐ రాజసమ్మయ్య, ఎస్‌డీఎఫ్ సీఐ భిక్షారెడ్డి, ములుగు ఎక్సైజ్ ఎస్సై లింగయ్యగౌడ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై రజి త, ఎస్టీఎఫ్ ఎస్సై బాలరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనుల తనిఖీ

వెంకటాపూర్, మార్చి 26 : మండలంలోని లక్ష్మీదేవి పేట, లక్ష్మీపురం గ్రామాల్లో ఉ పాధి హామీ పనులను క్వాలిటీ కంట్రోల్ అ ధికారి కేతావత్ ధరమ్‌సింగ్ మంగ ళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు లక్ష్మీదేవి పేటలో తుమ్మలకుంట, పెద్దమ్మకుంట, రోడ్డు పనులు, లక్ష్మీపురంలో రోడ్డు పనులను పరిశీలించారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ కోరె కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు రాధిక, భాస్కర్, సారంగపాణి, రామాచారి, భిక్షపతి, శ్రీనివాస్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523.
NTW-321500

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదు

ములుగు రూరల్, మార్చి 26 : దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని మానుకోట మాజీ ఎంపీ అజ్మీరా సీ తారాంనాయక్ అన్నారు. మంగళవారం ములుగులో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్త ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ చ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో బీజేపీ అ ధికారంలోకి రావడం ఖాయమన్నారు. పదే ళ్లుగా దేశానికి రక్షకుడిగా ప్రధాని మోదీ సేవ లందిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఏర్పా టు చేసి గిరిజన యూనివర్సిటీలో త్వరలో తరగతులు ప్రారంభిస్తామని, ములుగు ప్రాంతానికి రైలు మార్గాన్ని నిర్మిస్తామని సీ తారాంనాయక్ అన్నారు. సమావేశంలో గిరి జన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సు రేందర్, నాయకులు జవహర్‌లాల్, గాదం కుమార్, మల్లేశ్, రవిరెడ్డి, నాగరాజు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో మత్స్య సంపద పెంచాలి



పీవో చిత్రమిశ్రాకు వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

ఏటూరునాగారం, మార్చి 26 : ఏజె న్సీలో గిరిజనులకు చెరువులపై హక్కులు కల్పించి మత్స్య సంపదను పెంచాలని గి రిజన మత్స్య పారిశ్రామిక సహకార సం ఘాల అధ్యక్షుడు సిద్దబోయిన సురేందర్ కోరారు. ఐటీడీఏ కార్యాలయం ఆవరణ లో సంఘాలతో మంగళవారం సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా జి ల్లాలోని తొమ్మిది మండలాల సంఘాల అధ్యక్షులు జిల్లా అధ్యక్షుడిగా సురేందర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏజెన్సీలో వాగులు, చెరువులు, కుంటలు, జలాశయాలు ఉన్నాయని వీటిని ఉపయోగించుకుని ఉపాధి పొందేలా అధికారులు చొరవ చూపాలన్నా రు. గిరిజన మహిళా మార్కెటింగ్ సొసైటీలు ఏర్పా టు చేసి చేపల వంటకాలపై శిక్షణ ఇవ్వాలన్నారు. ఐటీడీఏ ద్వారా వలలు, సైకిల్ మోటర్లు, పడవలు అందజేయాలన్నారు. మార్కెటింగ్ షెడ్స్, మత్స్యకా రుల భవనాలు నిర్మించాలని కోరారు. అనంతరం పీవో చిత్రమిశ్రకు వినతిపత్రం అందజేశారు.

**నూతన కమిటీ ఎన్నిక**

మత్స్య సహకార సంఘం జిల్లా కమిటీని ఎన్ను కున్నారు. కమిటీ అధ్యక్షుడిగా సిద్దబోయిన సురేంద ర్, ప్రధాన కార్యదర్శిగా ఆలం భాస్కర్, సహాయ కా ర్యదర్శిగా వజ్జ నరేందర్, కోశాధికారిగా సొర్ల నరేం దర్, సభ్యులుగా పెరుమాండ్ల సుధార్, మడప శ్రీని వాస్, వజ్జ సాంబయ్య, ఈసం జనార్దన్, కొమురం చంద్రయ్య, కృష్ణారావు, శ్రావణ్ ఎన్నికయ్యారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ



లీకేజీతో వృథాగా పోతున్న నీరు

గణపురం, మార్చి 26 : మండల కేం ద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఎదురుగా మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ కావడంతో నీరంతా వృథాగా పోతున్నది. నాలుగు రో జులుగా అధికారులు పట్టించుకోకపోవ డంతో రోడ్డంతా బురదమయంగా మారిం ది. మిషన భగీరథ అధికారులు స్పందించి పైప్ లైన్ మరమ్మతు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### 28న రామప్ప హుండీ లెక్కింపు

వెంకటాపూర్, మార్చి 26 : మండలం లోని రామప్ప దేవాలయ హుండీ లెక్కిం పును ఈ నెల 28న ఉదయం 10 గంట లకు చేపట్టనున్నట్లు ఈవో బిల్లా శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ, ధ ర్మాదాయ, రెవెన్యూ, పోలీసు అధికారుల సమక్షంలో లెక్కించనున్నట్లు పేర్కొన్నారు.

### లారీ డ్రైవర్ అదృశ్యం

ములుగురూరల్, మార్చి 26 : లారీ డ్రైవర్ అదృశ్యమైన సంఘటన ములుగు మండలం కాసిందేవిపేటలో మంగళవారం జరిగింది. ఎస్సై వెంకటేశ్వర్ కథనం ప్రకా రం.. గ్రామానికి చెందిన ఎన్నిండ్ల సృజన్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మంగళ వారం ఉదయం 4:30గంటలకు పనికి వెళ్తున్నాని చెప్పి ఇంటి నుంచి వచ్చాడని పేర్కొన్నారు. సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో సృజన్ సోదరుడు ఎన్నిండ్ల శ్రవణ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి సృజన్ ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నా మని తెలిపారు. సృజన్ ఆచూకీ తెలిసిన వారు 8712670081,82 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.



కాటారం : పరామర్శిస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు

### బాధిత కుటుంబాలకు పరామర్శ

మహదేవపూర్, మార్చి 26 : మండలంలోని అంబట్ పల్లిలో ఇటీవల మృతి చెందిన నానువాల్ల పాపక్క కుటుం బ సభ్యులను మంగళవారం బీఆర్ఎస్ మంథని నియోజ కవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. మృతురాలి చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అనా రోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షు డు పట్టి వెంకటస్వామిని పరామర్శించారు. ఆయన వెంట నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జి కేదారి గీతాబాయి, మహ దేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీంఖాన్, నాయకులున్నారు.

**కాటారంలో..**

కాటారం : మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన తోట సమ్మయ్య కుటుంబ సభ్యులను పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు మంగళవారం పరామర్శించారు. ఆయన వెం ట నాయకులు వంశీ, వెంకటస్వామి తదితరులున్నారు.

# శ్రీ నాగులమ్మ ఉత్సవాలు ప్రారంభం

- ఆదివాసీ సంప్రదాయాలతో మండె మెలిగే తంతు
- గుడి శుద్ధి చేసిన పూజారులు



పూజలు చేస్తున్న ప్రధాన పూజారి

మంగపేట, మార్చి 26 : మండలంలోని వాగొ డ్డుగూడెం శివారులో వెలసిన శ్రీనాగులమ్మ గుడి వద్ద మంగళవారం ఘనంగా సుంకు పండుగ ఉత్స వాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఆదివాసీ పూజారులు, వడ్డెలు గుడిని శుద్ధి చేశారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం ఆదివాసీ మహి ళలు పాలాయిగూడెం సమీప గోదావరి నదికి వెళ్లి తీరంలో ప్రత్యేక పూజలు చేసిన బిందెలతో జలాలు తీసుకొచ్చి నాగులమ్మ అడేరాలు, గంటలు, మువ్వ లు, అకుం కొమ్ములు, గజ్జెలను శుద్ధి చేశారు. దేవ తల గద్దెలను పుట్ట మట్టితో అలికి, ముగ్గేసి, పసుపు కుంకుమలతో అలంకరించారు. అనంతరం గుడి ఆవరణలో ఉన్న సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరా జు, ఘుడికామరాజు, ఎర్రమ్మ, కంక నాగుల గద్దెల వద్ద పూజారులు, వడ్డెలు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆదివాసీ సంప్రదాయాలతో ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణస్వామి ఆధ్వర్యంలో మండెమెలిగే కార్యక్రమాన్ని జరిపారు. ఉత్సవాల్లో పూజారులు, వడ్డెలు బాడిశ నాగరమేశ్, మడకం లక్ష్మయ్య, సోడి సత్యం, మూయబోయిన శివ, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కొర్స శ్రీకాంత్, భవాని, కట్టం స మ్మక్క, తుర్స చిన్నబ్బాయి, సోడి శ్రీను, ఇర్ప రామ కృష్ణ, కొమరం ధనలక్ష్మి పాల్గొన్నారు.